664) ముఖారి

ప॥ సులభపుమార్గమును చుట్టిరానే వుండగాను । బలుప్రయాసపు కర్మబద్ధులైన జీవులు ।

************************************************************************************************



************************************************************************************************

చ॥ శ్రీపతిభక్తియనేటిచింతామణి వుండగాను । యేపున మోసపొయ్యేరు యేలో జీవులు ।
చేపట్టి నామాంకితపుసిద్ధరసము గలిగి । కోపుల నుడిగి పనిగొనరేలో జీవులు ॥

చ॥ అక్కడనే శరణాగతనేవోడ వుండగాను । యెక్కి భవార్ధి దాటరేలో జీవులు ।
తక్కక దాస్యమనేటి ధనము దమకుండగా । లెక్కించి కూడపెట్టుకోలేరు యేలో జీవులు ॥

చ॥ అటె శ్రీవేంకటేశు డంతరాత్మై వుండగాను । పట్టి కొలువరేలోపైపై జీవులు ।
పట్టపుహరిదాసులు ప్రత్యక్షమై వుండగాను । యిట్టె వారికృప చేరుటెన్నడో యీజీవులు ॥